# "కవ్వించే నవ్వులు- చలించే పువ్వులు"

శ్రీమతి సి. గీత

చెమటలు కక్కేముఖం, ఎర్రని పెదవులు వలిగిపోతున్నాయి తెల్లని పంటికొనలతో, జుట్టంతాఎగిరి ఎగిరి పోళనచేస్తున్నట్టు నాట్యమాడుతున్నాయి నుదిటిపై నజారె పయిటచెంగు బిగుసుకుపోయింది తామర తూళ్ళలాంటి చేతులలో చెమటంతాపరుచుకొని తడిసినరెవిక ఎగ వేసేవూపిరి, కళ్ళల్లో కాఠిన్యం నిరాశని ఒక్కసారిగా సూచిస్తున్నాయి. ఎయిర్ కండిషన్ రూములో నుంచి వచ్చిన తనలో ఏమిటి యీవేడి ఆవిరులు? ఎందుకంత ఆవేదన? పాపం సుధ పోళనచెంది, ఒడిపోయి తనసీట్లోకూచుంది. అంతపెద్ద కర్మాగారానికి నీలాకాశంలో చంద్రమామలో తనకొక్కటే Receptionist తనలోని అందాన్నో లేక తనుకున్న చదువు, విజ్ఞానాన్ని చూచియిచ్చారు కంపెనీ వారీవుద్యోగాన్ని తనకి తనఅగత్యం అనుకోవాలిమరి యిటువంటి, సంపాదనకోసంపడే తపన ఆరోజు తన ప్రియుడు కాదు, కాదు తన అంతరంగికప్రాణం త్వరగా రమ్మని కోరిన చిన్నకోరికకు తానుపొందిన వంచన వర్ణనాతీతం ఆఫీసరుగారి దగ్గరకి సెలవుకోసంవెళ్ళి తాను తెచ్చుకున్న అనుమతే ఈ ఆవేదన అర్థంలేనిబాధ ఎందుకు? ఈప్రశ్నకి జవాబు సుధకి తప్ప ఎవరికీ తెలీదు

ఆలోచనలమధ్య నలిగిపోతున్న మనసు అలవాటు ప్రకారం సీట్లో కూచుంది. పైన Fan తిరుగుతున్నా తనకు పట్టే చెమటలు, మనసులోని ఆవేదనకి సాక్ష్యాంగా నిలిచింది. ఎదురుగాహడావిడిగావచ్చి నిలచిన Visitors Madam Madam Factory లోకి పోవాలి, Pass యివ్వండి

ఊఁ... Yes ... మీ పేరు... మీ పేరు?

చెప్పాను Madem యిలా యివ్వండి Pass Book నేFillup చేస్తాను సంతకం పెట్టండి

Yes... Thank Q

ఏమిటి? తనెందుకువాళ్ళనిrecieve చేసుకోలేక పోతున్నది?

అదితనకే తెలుసు... యింకా యింకా ఎవరికీ తెలీదు లేదు ఎందుకోకూడా చెప్పలేదు Phone మ్రోగుతుంటె పరధ్యానంలో Receive చేసుకున్న Callకి తనే ఏమిటి జవాబులిస్తున్నది

Yes లేదా No అంతే అంతకు మించి తను మాట్లాడలేక పోతున్నది. ఎవరి ఆజానుబాహువు ... అందగాడా... ఏమో సుధకి మాత్రంఏమీ అనిపించటంలేదు అతడు ఎంతో సాధువులా అడిగాడు గోముగా Madam halth బాగా లేదా?

Yes ...సుధ జవాబు కాని తనే ఎందుకో తడుముకొని No No I am ok అంది

మరి ఎందుకలా వున్నారు? మనస్సు బాగాలేదా?

అవును ఆతని వూహానిజం కాని అవునని ఒప్పుకుందా?

సుధతెలీకుండానే అవునన్నట్టు తల తిప్పేసింది. వెంటనే యింకో ప్రశ్న అదేఎందుకో Madam?

దీనికి జవాబు తను చెప్పలేము కాని ఏదోచెప్పాలిగా అందుకే! అవును మాయింట్లో ఈవేళ మంచి Function అంటే పూజజరుగుతోంది, కాని నాకు Leave దొరకలేదు. ఆపూజజరగాల్సింది తాను చేయ్యాల్సిన వలపులపూజ తనప్రియులికి నిజం తనెందుకో చెప్పలేదు కాని ఎదుటివ్యక్తి అంతటితోపోదుగా దీనిలో ఇంత ఆలోచనా? చిన్న విషయం అందమైన మీముఖం కళ్ళుతూ భారంగావుంటె బాగా లేదు అంతగా వెళ్ళాలంటె ఒం ఆరోగ్యం సరిగాలేదని చెప్పక యారా?

[తరువాయి 14 వ పుటలో]

# కవ్వించే నవ్వులు- చలించే పువ్వులు

[7వ పుట తరువాయి]

చెప్పాను... అయినా... నాకు సెలవు దొరకలేదు. its allright మీ కేం కావాలి? అంది విసుగ్గా సుధ అతని బాధ వదిలించుకోవటానికి కాని అన్ని మనవూపాల్లోలాగా జరగిపుగా అతగాడు ఫరవాలేదు, నాకు తొందరేమిలేదు మీరు ఎక్కడిదాకావుండి మిమ్మల్ని త్వరగా మీరువెళ్ళాల్సినచోటుకు చేరుస్తాను నాకు vehicle వుంది అన్నాడు తడుముకోకుండా...

అదేవద్దు సుధకి కాని, తన దగ్గరకి రోజుకి వంద మందికిపైగా visitors వస్తూవుంటారు అందరూ రకానికి ఒకరుగా వుంటారు ఒకరు టీకి పిలుస్తారు యింకొకరు చిన్న,చిన్న బహుమతులు తెచ్చి అందంగామాట్లాడుతారు. అన్నిటికంటె విచిత్రం తను చేస్తున్న పనిని బట్టి లోకానికి చులకనా? లేక తనలో నిజంగా ఏదైనా ప్రత్యేకతా? ఏమో? ఏది ఏమైనా తనందరికి డ్రామాలోలాగా నవ్వుతూ receive చేసుకొని, ముచ్చటగా మాట్లాడి, తాను లొంగిపోకుండా అవతలివ్యక్తి తనపై అవకాశాన్ని పెంచుకోకుండా కాలాన్ని కర్కశంగా గడిపేస్తుంది

ఈ రోజు తనపై ఆఫీసరు అవమానించాడు అందుకే తాను ఆవేదనకి లోనయింది అవకాశాన్ని వినియోగించుకున్నాడు తన ఎదుటి వ్యక్తి సుధ Thanks నాకు మీ lift అక్కరలేదు. మీరు శ్రమపడకండి అంటూ ఏదో పనిలో వున్నట్లు ముఖం తిప్పి యింకో విజిటర్ని పలకరించింది సాయంకాలం ఏడు గంటలు దాటింది అదే నాటకానికి స్వస్తివాక్యాలు పలికి యిల్లు చేరింది.

తనకోసం నిరీక్షించి, నిరీక్షించి వేసారిన కళ్ళు ఎదురయ్యాయి సుధ ఆ చూపులు తప్పించుకునేందుకు జారిపోయింది. కాని తను ఎందుకు రాలేకపోయిందో చెప్పే అవకాశంకూడా తప్పుకుంది- సుధ అనుకున్నట్లు మోహన్ ముఖం చిట్లిస్తూ, అలవాటైన విసుగుతో తనలో తాను సుధను తిట్టి ఎన్నో తాను వంచన పొందినట్లు భావించి వెళ్ళిపోయాడు.

ఇక సుధకెట్లా నిద్రపట్టేది? తనని చూచి జాలిపడేవాళ్ళు లేరు ఆలస్యాన్ని క్షమించి ఓదార్చే పెదవులు కసిగా వెక్కిరించాయి తన్ని కాని సుధ తను రాలేకపోయిన కారణాన్ని చెప్పాలనీ నాలుగురోజులు కనురెప్పలు బరువెక్కేవరకు ఎదురుచూచింది. కాని కాలం కలిసిరాలేదు నిజంచెప్పి తన ఆవేదనని ఆర్చుకునే అవకాశమే లేకపోయింది, రోజులు గడిచాయి అంటె కొన్ని రోజులు మాత్రం

మోహన్ సుధని అడిగాడు ఏమని? సుధా ఆరోజు నన్నెందుకు అవమానించావు?

ఏ రోజు?

నన్ను రమ్మని రాణీలాగా ఆఫీసులో కూర్చొని ఆరుగంటలకి వచ్చావే ఆరోజు అన్నాడు కసిగా

సుధ నీళ్ళు కారిపోయింది అవును రాలేకపోయాను, సెలవు దొరకలేదు—

ఓహో! మహా నువ్వు సిన్సియర్గా పని చేస్తావుగా అందుకే నువ్వులేకపోతే పని ఆగిపోతుందని మీ ఆఫీసరు అనుమతి యిచ్చివుండడు కదూ! అన్నాడు వెక్కిరింతగా

సుధకి యింకా ఓర్చుకునే సహనం లేకపోయింది. కళ్ళవెంట వచ్చే కన్నీటిని ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడుస్తూ లేదు మోహన్ లేదు నాకు నిజంగా సెలవు దొరకలేదు దానికి కారణం నాకొక్కరికే తెలుసుఅంది గట్టిగా అరుస్తున్నట్లు.

అనుకోని మార్పుకు మోహన్ నిశ్చేష్టుడై సుధా ఏమిటి ఈ ఏడుపు నేనేమన్నానని కారణం అడిగాను అంతె

అవును ఆ కారణం చెప్పాలని నేనెన్ని రోజులనుంచి తపన పడుతున్నానో నీకేంతెలుసు అయినా తెలుసుకోవాలని నువ్వెందుకు అనుకుంటావు అంది ఏడుపు ఆపుకుంటూ

ఛ ఏడవకు నిజంచెప్పు నిన్ను ఆఫీసులో ఎవరైనా ఏమన్నా అన్నారా? మీ ఆఫీసరా?

అవును నాఆఫీసరు ఒక కిరాతకుడు కాదు మోహన్ నిజంచెప్పాలంటె అతనొక అవివేకి నేనంటె అతనికి చాలా యిష్టంట నన్ను ఎప్పుడు తన రూముకి పిలిచి తనతో పికార్లకి, హోటళ్ళకి సరదాగా రమ్మంటాడు నా కుర్చీని నా ఆరోగ్యాన్ని తను చక్కపరుస్తానంట జీవితం చాలా చిన్నది అందుకే సుఖాలు అన్నితియ్యగా వుండాలి సుఖపడటానికే ప్రయత్నించాలి మనిషి అంటూ ఏవేవో వుపన్యాసాలు యిస్తాడు అవన్నీ పట్టిచ్చుకోనటు నేనేదో జవాబు చెప్పి తప్పించుకునేదాన్ని ఒక రోజు

నిం దీసేఅడిగాడు తనతో పిక్‌నిక్‌కి రమ్మని అలవాటులేదు, మీపైన ఆలోచనలేదు అంతకంటె ఎక్కువ నేనెవరికోనో అప్పుడే నా ఆశలను పెంచుకున్నాను. Sorry అనిగట్టిగా చెప్పివచ్చేశాను.

ఆరోజునుంచి నేనంటెకోపం ప్రతిదానికీ ఈసడింపుగా మాట్లాడుతాడు చిన్నఅవకాశాన్ని వినియోగించుకొని నావల్లలేని తప్పులని వున్నట్లు వూహించి అరుస్తాడు. తిడతాడుకూడా! వుద్యోగం నా జీవితంగామారిన ఈ సమయంలో ఏమీఅనలేక దీనావస్థలో పనిచేస్తున్నాను మామూలుగా యిప్పుడు చెప్పు నావల్లజరిగిన అపరాధం అంది గంభీరంగా బిగపట్టి వూపిరిని వదిలిన మోహన్ వింతగా సుధలోకి చూస్తూ! నీకళ్ళల్లోవున్న దీనావస్థని గుర్తుపట్టలేకపోయాను, Sorry నాకోసం నీవేమి బాధపడకు, నీఎంగేజుమెంట్స్‌కి నేనడ్డురాను అంటూ వెళ్ళిపోయాడు స్థంభించిపోయింది సుధ

తన వూహల్లో తేలియాడిన ఆలోచనలు కావుకదా- ఏమిటీవైపరీత్యమో సుధలు బలికే తనకా ఈ ఎదురు తగిలినగాయం సుధకు కావలసింది తన్ని తనుగా అర్థంచేసుకొని అంగీకరించే మనస్సు తనలోని దైన్యస్థితిని ఆధారంచేసుకొని అవమానించాడు తనమోహన్ యింక సుధకి మనుషులపైన నమ్మకంపోయింది. ఏమగవాడైనాయింతేనా? అనుకుంది ప్రపంచంలో వున్న జాతులు రెండు. అవి స్త్రీ, పురుషులు వీరి మధ్యవైరం అనురాగం, అనుబంధంకూడా వుంటాయి తనపాలయింది మొదటిది మాత్రం. మోహన్‌పైన ఎన్నోఆశలు పెంచుకుందితాను. తనసర్వస్వం అతనేనని అనుకుంది. తన్ని అర్థంచేసుకొని, లరాంగిగా అంగీకరించ కలిగిన వ్యక్తిత్వంకలవాడని ఆపోహపడింది. అందరిలా తన్నొక ఆటబొమ్మగామాత్రం మనస్సుపెంచుకున్న మమ తెరుగనిమనిషి తాను కావాలంటె రోజుకొక పార్టీకి పోగలను రోజుకొకేస్నేహముకావాలని కోరుకుంది కాని కాలం వక్రించింది యింక తనెందుకీ కట్టుబాట్లు తన చుట్టూవున్న వాతావరణంలో కావాలని అనిపిస్తే ఎన్నోవిధాలప్రత్యేకతలున్న వాళ్ళు తన్ని సుఖపెంచగలరు తనుపడేవేదనకి అర్థంలేదు తనెందుకు స్వేచ్ఛగా వూపిరులు పీల్చుకోరాదు ఆనందాన్ని, అనుభవాన్ని తానెందుకు ఆస్వాదించరాదు నిజంగా తను కనుసైగమాత్రం చేస్తే ఎగిరి పడేవాళ్ళువున్నారు తనలోని నిజాన్ని, నిజంగానే అంగీకరించలేని తనవాళ్ళని చెప్పుకునే కొద్దిమందికికూడా తనపైనవున్న ఆలోచనలు కుంటివని తెలిశాక యింక ఎవరికితను సమాధానంచెప్పాలి ఎందుకు పడాలి ఈ మథన మంచిఅనేది మనస్సు ఏర్పరచిన కట్టుబాటు మాత్రం చెడు అనేది అవధులులేని విమర్శకలది యింతేగదా మనిషి ఏర్పరచినపిట్టగోడలు కావుయివి కోటగోడలు. యింతఆలోచన యింతమనతాపం ఎందుకు? కడిగినట్లుగా మనస్సు నిర్మలమయింది సుధకార్చిన కన్నీటికి పరిసరాలు తన్ని స్మశానభూమిపై ఒంటరిగా ఒదిలినట్లు భయపడింది. హు... నిజానికి తనెంత పిచ్చిగా ఆలోచిస్తున్నది తనవాళ్ళని ఎవరినైతే భ్రమపడిందో వాళ్ళే కాదనటంతో అహందెబ్బతిన్నది- ప్రతిమనిషి యింతే ఎదిటివ్యక్తి ఒక అమ్మాయితో మాట్లాడుతే ఒర్చుకోలేక ఎగతాళిచేస్తాను. మళ్ళీ తనేమాట్లాడడం జరిగితే ఎగిరిగంతేస్తారు. చివరికి అందరూ చాటుగా చులకనగా మాట్లాడుతారు ఎందుకో ఈ విపరీతం అందే వరకు ఆరాటం ఆతరువాత చులకన నీచంగా మాట్లాడటం, చిన్నచూపు చూడటం చనువుగా వుండటం యివన్నీ సర్వసాధారణం యింక ఆలోచనాలు ఆవిరి అయిపోయాయా అన్నంతగా ఆలోచించిందిసుధ యిక నిర్మలంగా, శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది

వేడిఆవిరులు ద్రవించి కారే కారే వర్షధారలాగా కన్నీళ్ళలో ముఖం తడిసిపోయింది. యింకా పడవాలన్నా నీళ్ళుకూడా కరువయినాయి. సుధలోవచ్చిన నిశ్చలనభావాలు, ఒక తీర్మానానికివచ్చాయి తను ఎవరినీకోరదు తనుసుధగానే నిలచిపోతుంది- తనసుధలను పంచిఇచ్చే అంతరంగానికి అడ్డుగోడలు నిలుపుకుంది చాలు-

"జీవితం ఇంతకారం అనిఅనుకుంటె తనస్సులు పుట్టేదేకాదు"


గృహవాస్తు

ఉచితసలహాలు పొందండిపను
స్త గృహవాస్తుదోషములకు
ఈక్రిందివారిని సంప్రదించండి

కా॥ సుబ్రమణ్యాము
చుక్కాని సంపాదకులు,
Phone: 43173.


